# సణుగుడు

* మంత్రిగా వుంటూ ముష్టి బుద్ధులు మానకుంటే ఎట్లా?
* ఈ కాంట్రాక్టర్లు, ఇంజనీర్లను ఉరి తీసినా పాపం కాదు!

మంత్రి అనే పదవికి, పదానికి ఒక విలువ, గౌరవం, ప్రతిష్ట, హుందాతనం వుంటాయి; వుండాలి కూడా! ప్రజాస్వామ్య వ్యవస్థలో మంత్రులు పాలకుల క్రింద లెక్క. ప్రజలకు సంబంధించిన విధాన నిర్ణయాలు తీసుకోవాల్సిన బాధ్యత వారిదే. ఎమ్మెల్యేలు, ఎమ్పీలు కేవలం ప్రజా ప్రతినిధులు; ప్రజలకు సంబంధించిన అంశాలపై చట్ట సభల ద్వారా ప్రభుత్వానికి నివేదన చేయడం వరకే వారి పని; కాని మంత్రులు నిర్ణయాధికారం కల్గి వుంటారు. అధికార యంత్రాంగంపై పర్యవేక్షణాధికారం కూడా మంత్రులదే. ఇంత గురుతరమైన బాధ్యత కల్గిన మంత్రులు తమ వ్యక్తిగత జీవితంలో హుందాతనం పాటించడం తప్పనిసరి. వారి భాష, వేషం, మాట వంటివన్నీ ప్రజలు అనుక్షణం గమనిస్తూ

**డోలేంద్ర**

వుంటారు కాబట్టి అప్రమత్తతో మెలగడం అవసరం. మంత్రుల ప్రవర్తన ప్రభుత్వ తీరును ప్రతిబింబించేదిగా వుండాలి.

కొత్తగా మంత్రివర్గంలో చేరిన సినీ హాస్య నటుడు బాబు మోహన్ నెల్లూరు పర్యటనలో ప్రవర్తించిన తీరు చూస్తే ఛీ.. అన్పించింది. సినిమాలలో ఆయన పాత్రలన్నీ హాస్యం కోసం సృష్టించినవే. దాన్ని హాస్యం అనడం కంటే వెకిలి తనం అనడం నిజానికి దగ్గరగా వుంటుంది. ఒంటి మీద చొక్కా లేకుండా, గోచి గుడ్డ ధరించి, చేతిలో చిప్ప పట్టుకుని అడుక్కుంటూ కన్పించే పాత్రలే ఎక్కువ బాబు మోహన్‌కు; పైగా ప్రతి సినిమాలో ఎవరో ఒకరు ఆయన్ను కాలితో ఎగిరి తన్నడం మామూలు. నిర్మాతలకేమైనా ఈ తన్నుడు సీన్ల మీద సెంటిమెంట్ వుందేమో తెలియదు; బాబుమోహన్‌ను కాళ్లతో తన్నే సన్నివేశం వుంటే తమ చిత్రం బాగా ఆడుతుందని భావిస్తారు కాబోలు. ప్రతి సినిమాలో ఆయన ఎవరో ఒకరి చేత తన్నులు తింటూనే వుంటాడు. అందులోనూ ఎంతో ఎగతాళి, చవకబారు తనం. మరొక ప్రక్క అతడి చేత అడ్డమైన బూతు డైలాగులు పలికించడం కూడా నిర్మాతలకు ఒక సరదా. వీటన్నిటితో బాబుమోహన్ పట్ల ప్రజలలో ఒక విధమైన చులకన భావం ఏర్పడి వుంది. నటులు తాము నటించే పాత్రలకు అనుగుణంగానే ప్రజలలో అభిమానం సంపాదించుకోవడం మామూలే!



నెల్లూరు టౌన్‌లో ప్రజాభారతం వారపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు ఆదాల ప్రభాకరరెడ్డి, వివేకానందరెడ్డి, రామనారాయణరెడ్డి, ఫోటోలో పత్రిక ఎడిటర్ షైదా, న్యాయవాదులు పి.వి.రమణారెడ్డి, అబ్బాయిరెడ్డి, శ్రీధరకృష్ణారెడ్డి తదితరులున్నారు.

పౌరాణికాలలో అద్భుతంగా, అత్యంత సహజంగా నటించినందువల్లనే ఎన్టీఆర్‌ను దేముడిగా కొలిచారు జనం. నాగేశ్వరరావు ను చూస్తే ప్రేమకథలు గుర్తుకు వస్తాయి; మోహన్‌బాబును చూస్తే విలన్ గుర్తుకు వస్తాడు. అట్లానే బాబుమోహన్‌ను చూస్తే అడుక్కతినేవాళ్లు గుర్తుకు వస్తారు. ఆయనతో పాటు హాస్య నటుడిగా నటించే కోట శ్రీనివాసరావు వంటి వారి పట్ల జనంలో ఆరాధనాభావం వుంది; దురదృష్టవశాత్తు బాబుమోహన్‌కు ఆ అదృష్టం దక్కలేదు.

అటువంటి వాడిని మంత్రిని చేయడమే చాలా గొప్ప విషయం. దేముడిచ్చిన వరం వలె తనకు దొరికిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన ఆయన మంత్రిత్వం స్వీకరించిన తర్వాత కూడా ఆ ముష్టి బుద్ధులు మానడం లేదు. మొన్న నెల్లూరు పర్యటనలో ఆయన పాల్గొన్న ప్రతి సభలోనూ తాను ఒక సినిమాలో నటించిన 'ఇంత కూరుంటేయమ్మో, ఇంత బువ్వుంటేయమ్మో' అనే ముష్టి పాటను పాడి విన్పించాడు. పైగా దానికనుగుణంగా నృత్యం కూడా చేశాడు. తిరునాళ్లలో చిలకలూరిపేట రికార్డు డ్యాన్సర్లు ఇటువంటి అనాగరిక చేష్టలు చేస్తే చూడబుద్ధి అవుతుంది కాని, ఒక రాష్ట్ర మంత్రి వేదికెక్కి ఆ వెకిలి చేష్టలు చేయడం ఎంత జుగుప్సాకరం? ఆ సన్నివేశం చూస్తుంటే కడుపులో దేవిన భావన కల్గింది సభికులకు.

ఇటువంటి ముష్టి బుద్ధి కల్గిన వాడిని మంత్రిని చేసిన చంద్రబాబును అనాలి కాని ఆయన్ను తప్పుబట్టి ఏమి లాభం చెప్పండి. కనకపు సింహాసనం ఎక్కించినంత మాత్రాన వెనుకటి గుణాలు మానడం అందరి శక్యం కాదు కదా?

***

నెల్లూరు - పొదలకూరుల మధ్య తారు రోడ్డు దుర్గతి చూస్తే ఎవరికైనా పైన చెప్పిన అభిప్రాయం కల్గడంలో విచిత్రమేమీ వుండదు. పట్టుమని పది నెలలు కూడా కాలేదు - ఈ రోడ్డును డబుల్ లైన్ రోడ్డుగా విస్తరించి. కొన్ని కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం క్రుమ్మరించారు. కాని ఇప్పుడు దాని స్థితి చూస్తే - అయ్యో అన్పిస్తున్నది. పాత రోడ్డుకు అటు ఇటు వేసిన కొత్త రోడ్డు కలికానికి కూడా కన్పించడం లేదు. మొత్తం వానకు కొట్టుకపోయింది. క్రింద రాళ్లతో సహా కోసుకపోయింది. దానితో అంచుల దగ్గర అడుగులోతు కాలువలు ఏర్పడ్డాయి. ఏ వాహనమైనా చూసుకోకుండా రోడ్డు మార్జిన్‌లో దిగడానికి ప్రయత్నిస్తే తిరగబడిపోవడం ఖాయం. ఎక్కడో ఒకటీ అరా దగ్గర్ల ఇటువంటి పరిస్థితి ఏర్పడితే పోనీలే అని సర్దుకపోవచ్చు. కాని మొత్తం పాతిక కిలోమీటర్ల దూరమూ అదే పరిస్థితి. దానితో పొదలకూరుకు వెళ్లాలంటే గంట, గంటన్నర సమయం పడుతున్నది. కార్లు, లారీలు గుల్ల గుల్ల అవుతున్నాయి.

ఏమిటీ అన్యాయం? కాంట్రాక్టర్లు వ్యాపారం చేసేది లాభం కోసమే కావచ్చు. కాని ఆ లాభాలకు కూడా ఒక పరిమితి అవసరం లేదా? వేసిన

తరువాయి 6వ పేజీలో



ప్రొ॥ సూరి గారు

శ్రీ రాజ్ హైరర్స్

ఆమని గార్డెన్ రెస్టారెంట్ ప్రక్కన, ఫత్తేఖాన్‌పేట సెంటర్, నెల్లూరు-3.
ఫోన్స్: 637077, 634001, 347077(R)

అన్ని కొత్త వస్తువులు మా ప్రత్యేకత

టైగర్ షామియానాలు, చైనా షామియానాలు, ఫైబర్‌చైర్స్, డైనింగ్ టేబుల్స్, బఫే స్టాల్స్, హీటర్లు, క్లాత్ పందిళ్లు, జంబో షామియానాలు, డిన్నర్‌ప్లేట్స్ అన్ని రకాల పాత్ర సామాన్లు బాడుగకు ఇవ్వబడును.

వివిపి చైర్స్, స్పెషల్ సింహాసనం చైర్స్, స్టేజీ బల్లలు మరియు స్టేజి కార్పెట్స్, టార్పాలిన్ పట్టలు, ఫ్యాన్స్, ఎయిర్‌కూలర్స్ బాడుగకు ఇవ్వబడును.





ప్రొ॥ ధనరాజ్

శుభాకాంక్షలతో: ప్రొ॥ నర్సింహులుశెట్టి, ప్రొ॥ రవీంద్రబాబు, ప్రొ॥ రమేష్‌బాబు
సాయినాథన్ & కం., ట్రంకురోడ్డు, నెల్లూరు - 1

# పోలీసు అమరవీరుల సంస్మరణ దినం

(అక్టోబరు - 21)



ప్రజాసేవ చేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు సోదరులకు మా సంస్మరణ అజరామరం మీ అనన్యత్యాగం! అందుకోండి మా నీరాజనం!!

మీ రేపటి కోసం ఈ రోజు ప్రాణాలర్పించిన మన పోలీసు వారికివే మా నీరాజనాలు

నెల్లూరు జిల్లా పోలీసు శాఖ

JAGAN GROUP OF INSTITUTIONS

2nd Lane, Ramalinga Puram, Nellore - 3.

## నెల్లూరు సంగతులు

4పేజీ కొరవ

ఇక్కడ నివాస మున్నట్లు పాస్ పోర్టులు పొందడం పలు అనుమానాలను రేకెత్తిస్తూంది. సహజంగా ఒక వ్యక్తి పాస్ పోర్ట్ కావాలంటే దరఖాస్తుకు, రేషన్‌కార్డ్ నేటివిటి సర్టిఫికేట్, ఎమ్మార్వో ధృవీకరణ వంటి వాటినన్నీ జతచేసి హైదరాబాద్‌లోని పాస్‌పోర్ట్ కార్యాలయానికి పంపాలి. అక్కడికి చేరిన పాస్‌పోర్టును ఆయా జిల్లాల ఎస్పీల నేతృత్వంలో పని చేసే స్పెషల్ బ్రాంచ్‌కు, పాస్‌పోర్ట్ కార్యాలయం తిరిగి పంపి విచారణ చేసి పంపమని కోరుతుంది. ఇక్కడ నుంచే అసలు కథ మొదలవుతుంది. స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ దరఖాస్తు చేసిన వ్యక్తి పేరు అదేనా... కాదా... కులం... ఎన్ని సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో వున్నారు. కేసులేవైనా వున్నాయా? ప్రస్తుతం ఏ పని చేస్తున్నాడన్న వివరాలన్నీ రహస్యంగా సేకరించి రిపోర్ట్ వ్రాసి పంపాలి. దీని ఆధారంగానే పాస్‌పోర్ట్ జారీ అవుతుంది. కాని గత కొన్ని నెలలుగా స్పెషల్ బ్రాంచ్ పోలీసులతో సంబంధాలు ఏర్పరచుకొన్న ఏజంట్లు ప్రాథమిక విచారణ లేకుండానే ఈ పని పూర్తి కానిస్తున్నారు. తాము చెప్పిన అడ్రస్‌కే కవరు తెచ్చివ్వమని పోస్ట్‌మ్యాన్‌తో ముందుగానే మాట్లాడుకొంటున్నారు. ఈ తంతు ముగించడానికి ఒక్కొక్క పాస్‌పోర్ట్ తయారీకి నాలుగు వేలనుంచి ఐదువేలు తీసుకొంటున్నారు. మిగతా ప్రాంతాలతో పోల్చితే ఈ మొత్తం తక్కువ కావడంతో విజయవాడ, చెన్నై ప్రాంతీయులు పాస్ పోర్ట్‌లు పొందడానికి నెల్లూరులోని ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికి ఎన్ని నకిలీ పాస్ పోర్ట్‌లు నెల్లూరులో తయారయ్యింది ట్రావెలింగ్ ఏజంట్లు, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, పోస్ట్‌మెన్‌లకు మినహా మరొకరికి తెలియదు. ఈ వ్యవహారమై ఎస్పీ దృష్టి సారిస్తే బాగుంటుంది.

### హాజ్‌కమిటీలో నెల్లూరీయులకు స్థానం

ముస్లింల పవిత్ర పుణ్యక్షేత్రాలు మక్కా - మదీనాలకు రాష్ట్రం నుంచి వెళ్లే భక్తులకోసం ఏర్పాట్లు చూసే రాష్ట్ర హాజ్‌కమిటీలో ఇద్దరు నెల్లూరీ యులకు స్థానం లభించింది. నెల్లూరువాసి, తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ కార్యవర్గ సభ్యుడు న్యామతుల్లాతో పాటు, కావలికి చెందిన మహమ్మద్ అహ్మద్‌బాషాను ముఖ్యమంత్రి ఈ కమిటీలో సభ్యులుగా నియమించారు.

## టపాసులు

4వ పేజీ కొరవ

కోవడంతో పాటు పండుగ పూట దౌర్జన్యంగా టపాకాయలు తీసుకవెళ్తుంటారు. టపాకాయల లైసెన్సుల జారీ మొదలు అమ్మకం వరకు ఈ వ్యవహారం వినియోగదారులను దగా చేసే వ్యాపారమే. దీనిలో భాగమే ఈ లంచాల ప్రహసనం.

## శృంగార వాసన

9 పేజీ కొరవ

లోనూ క్యాబరే డ్యాన్సర్‌గా నటించి బోలెడు అవార్డులు తెచ్చుకొంది. ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు ఎం.ఎఫ్ హుస్సేన్ తీస్తున్న 'మీనాక్షి' చిత్రంలోనూ నటిస్తుంది. సత్తా, పోలీస్‌ఫోర్స్, సహసాద్‌పార్ వంటి పర్ఫార్మెన్స్‌కు అవకాశమున్న చిత్రాల్లో నటిస్తున్నా, మామూలు చిత్రాల్లో నల్లపూసై పోయింది. హీరో బాలకృష్ణ మీద అభిమానంతో ఆయన సరసన పాత్ర చిన్నదైనా వెరైటీగా వుండడంతో చాలా రోజుల తర్వాత తెలుగుచిత్రం చెన్నకేశవరెడ్డిలో నటించింది. ఇప్పుడు నటిస్తున్న చిత్రాల్లోనూ టాబుకు అవార్డులొస్తే ఇక మామూలు చిత్రాల్లో ఆమెను చూడలేక పోవచ్చు.

## చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

వెంకటేష్ తన నటనా స్థాయిని నిలుపుకొన్నాడు. మిగతా నటీనటులు పర్వా లేదు. చిత్రం బాగాలేకపోయినా వెంకటేష్ మీద అభిమానంతో చిత్రం చూస్తున్నారు. జెమినీ టైటిల్‌సాంగ్ అందర్నీ ఆకట్టుకొంటుంది.

సింహపురి ప్రజానీకం అందమైన చిరునవ్వుల కొరకు
విజయదశమినాడు అపూర్వకానుకగా
మీ ముందుకు వచ్చింది.
అజిత
మల్టీస్పెషాలిటీ డెంటల్ క్లినిక్
ఎఫ్‌సిఐ ప్రక్కన, బృందావనం, నెల్లూరు



డా॥ పచ్చిపాల మన్‌మోహన్‌రెడ్డి BDS
డెంటల్ సర్జన్



డా॥ పి. అజిత BDS
డెంటల్ సర్జన్
గమనిక: ఎత్తుపళ్లు, వంకరపళ్లు, పంటి మధ్య సందులు సరిచేయుటలో ఆధునిక నిపుణత కల్గిన డాక్టర్ అశోక్ MDS (మద్రాసు) గారిని ప్రతినెల మూడవ ఆదివారం మా హాస్పిటల్ నందు సంప్రదించగలరు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం
(అక్టోబరు 21)



ప్రజాసేవ చేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు సోదరులకు మా సంస్మరణ
అజరామరం మీ అనన్యత్యాగం! అందుకోండి మా నీరాజనం!!
మీ రేపటి కోసం ఈ రోజు ప్రాణాలర్పించిన మన పోలీసు వారికివే మా నీరాజనాలు
నెల్లూరు జిల్లా పోలీసు శాఖ
I-TOWN POLICE :: NELLORE TOWN

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం
(అక్టోబరు - 21)



ప్రజాసేవ చేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు సోదరులకు మా సంస్మరణ
అజరామరం మీ అనన్యత్యాగం! అందుకోండి మా నీరాజనం!!
మీ రేపటి కోసం ఈ రోజు ప్రాణాలర్పించిన మన పోలీసు వారికివే మా నీరాజనాలు
నెల్లూరు జిల్లా పోలీసు శాఖ
నెల్లూరు ఉడ్‌కాంప్లెక్స్ టింబర్ మర్చంట్స్ & సామిల్ ఓనర్స్ అసోసియేషన్
ఉడ్‌కాంప్లెక్స్, నెల్లూరు

Registered : RN 1156 / 57 No. Plg. / RNP / 52 / 8 / 2000



MODERN EYE HOSPITAL
A MISSION FOR VISION

# ప్రారంభోత్సవ ఆహ్వానం

నెల్లూరు నగరానికే గర్వకారణంగా తీర్చిదిద్దబడిన అత్యాధునిక కంటి వైద్యశాల

# మాడరన్ `ఐ' హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్

వెంకటరమణ హోటల్ ప్రక్కవీధి, పొగతోట, నెల్లూరు - 1. ఫోన్: 324868 (5Lines)



## ప్రఖ్యాత కంటివైద్య నిపుణులు

డా॥ పి.ఎల్.రావు M.S., F.P.S.M (Madurai)
కాంటాక్ట్ లెన్స్, పీడియాట్రిక్ ఆప్తాల్మాలజీ & స్క్వింట్ క్లినిక్

డా॥ శ్రీమతి పి.భారతి D.O.(Madurai) F.A.M.S.(Coimbatore) F.P.M.S(U.S.A)
క్యాటరాక్ట్ & ఐ కలెక్షన్స్ సెంటర్

డా॥ ఓ. గోపాలకృష్ణ M.S., F.G.O(Madurai) F.A.C.S(USA)
ఐఓఎల్ క్లినిక్ & లేజర్స్

డా॥ జె.కె.రెడ్డి M.S., F.C.M.S.(Madurai) F.A.C.S(Germany)
కార్నియా క్లినిక్

డా॥ వి.విజయలక్ష్మి M.S., F.G.M.S.(Madurai)
గ్లకోమా క్లినిక్

డా॥ వై. సుజాత M.D., F.O.M.S(Madurai)
ఆర్బిట్ & అక్యులోప్లాస్టి క్లినిక్

డా॥ ఎన్. చిన్నలక్ష్మయ్య M.D., F.V.R.S(AIIMS, New Delhi)
రెటీనా క్లినిక్

## శుభ ప్రారంభం :: 25.10.2002తేది శుక్రవారం రాత్రి 7.00 గంటలకు

హాస్పిటల్ ప్రారంభకులు
**డా. పి.విజయలక్ష్మి** M.S.,
చీఫ్ మెడికల్ ఆఫీసర్, అరవింద్ ఐ హాస్పిటల్, మదురై

ఇన్ పేషంట్ బ్లాక్ ప్రారంభకులు
**డా. హెచ్.శ్రీ రంగనాథ్** M.S.,D.O.,
H.O.D.OPHTHALMOLOGY DEPARTMENT
J.N. మెడికల్ కాలేజి, బెల్గాం

హంఫ్రే ఫీల్డ్ ఎనలైజర్ ప్రారంభకులు
**లయన్ డా. పి.మధుసూధనశాస్త్రి** M.S.,
ప్రముఖ జనరల్ సర్జన్, నెల్లూరు

ఔట్ పేషంట్ బ్లాక్ ప్రారంభకులు
**శ్రీ కె.వి. రత్నం**
డైరెక్టర్ - రత్నం గ్రూపు విద్యాసంస్థలు, నెల్లూరు

సెమినార్ హాల్ ప్రారంభకులు
**లయన్ శ్రీ పి.వెంకటేశ్వర్లు**
వైస్‌ప్రెసిడెంట్, మండల ప్రజాపరిషత్
పామూరు, ప్రకాశం జిల్లా

ఫ్రీ పేషంట్స్ ఆపరేషన్ థియేటర్-II ప్రారంభకులు
**డాక్టర్ పి.వెంకటేశ్వర్లు** M.B.B.S.,D.G.O.,
నెల్లూరు నర్సింగ్ హోం, నెల్లూరు

ఫ్రీ పేషంట్స్ జనరల్ వార్డు ప్రారంభకులు
**శ్రీ డి.ఎం.జైన్**
గుడ్‌లక్ డైమండ్స్, కాపువీధి, నెల్లూరు

ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ప్రారంభకులు
**డా. ఎం. శ్రీనివాసన్**
చీఫ్ మెడికల్ ఆఫీసర్, అరవింద్ ఐ హాస్పిటల్, మదురై

IRIS డయోడ్ రెటీనల్ లేజర్ ప్రారంభకులు
**లయన్ డా.కె.ఎస్.జి. హెబ్బార్** D.O.,
సీనియర్ ఆప్తాల్మిక్ సర్జన్, నెల్లూరు

మాడరన్ ఐ హాస్పిటల్ వెబ్‌సైట్ ప్రారంభకులు
**శ్రీ ఓ.శేషగిరి రావు**
సీనియర్ మేనేజర్, వైశ్యాబ్యాంక్, ముంబై

డాక్టర్ సోదరులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయ ప్రార్థన.



డా. పి.ఎల్.రావు
M.S., F.P.S.M (Madurai)



డా. శ్రీమతి హెచ్.భారతి
D.O.(Madurai) F.A.M.S.(Coimbatore) F.P.M.S(U.S.A)



డా. ఓ.గోపాలకృష్ణ
M.S., F.G.O(Madurai), F.A.C.S(USA)


Edited, Printed and Published by N. Dolendra Prasad at